# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 04 - మే - 2025 సంపుటి : 16 సంచిక : 271 పేజీలు 06 వెల : 6/-


## ఫ్యూచర్ సిటీలో 'ఈ-సిటీ'

- పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తొలగించడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్
- ద్వితీయశ్రేణి నగరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటన
- రాష్ట్రంలో రూ. 300కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సిరా నెట్‌వర్క్‌ఎల్‌సిజిసి రెజుల్యూట్ గ్రూప్ 2500 మందికి ఉపాధి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ'లో వేయి ఎకరాల్లో ప్రత్యేకంగా 'ఎలక్ట్రానిక్ సిటీ(ఈ సిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో సయుక్తంగా రూ.300 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన టెలికాం ఉత్పత్తుల సంస్థలు సిరా నెట్ వర్క్ (తైవాన్), ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్‌తెలంగాణ ప్రతినిధులతో ఆయన శనివారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. ఈ తరహా పరిశ్రమలు ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. టైర్ -2, టైర్ -3 నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో వారి అవసరాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యయ్యేందుకు ముందుకువచ్చిన సిరా నెట్ వర్క్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సుమారు 10 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పరిశ్రమ ద్వారా 2500 మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక్కడ 5జీ నెట్ వర్క్ , మల్టీ లేయర్ నెట్‌వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్స్ తదితర టెలికాం ఉత్పత్తులను తయారు చేస్తారన్నారు. ఈ పెట్టుబడితో ఇండో తైవాన్ మధ్య సత్సంబంధాలు మరింత

మిగతా 6లో..

## పాక్‌పై మరో అస్త్రం..

- వస్తువుల దిగుమతి, రవాణాపై నిషేధం
- మూడో దేశం ద్వారా రాకుండా ఆంక్షలు
- మెయిళ్లు, పార్శిళ్ల డెలివరీలపై నిషేధం



**న్యూఢిల్లీ:** పాకిస్తాన్‌లో ఉత్పత్తి అవుతూ మన దేశానికి దిగుమతి అవుతున్న అన్ని రకాల వస్తువుల రవాణాపై కేంద్రం నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో అట్టారీ వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును (ఐసీపీ) ప్రభుత్వం గత నెలలోనే మూసవేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి. భారత, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న రూ.3,886 కోట్ల వాణిజ్యం ఈ చర్య ద్వారా నిలిచిపోతుందని అందరూ భావించారు. అయితే ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్ తన వస్తువులను భారత్‌కు ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయి. దీంతో భారత్ మరో అడుగు ముందుకు వేసింది. దేశంలోకి పాక్ ఉత్పత్తులు, ఇతర వస్తువులు ప్రవేశించేందుకు ఎలాంటి అవకాశాలు లేకుండా ప్రభుత్వం తక్షణ నిషేధాన్ని విధించింది. ప్రభుత్వ ఉత్తర్వులు 'ప్రత్యక్షంగా కానీ లేక పరోక్షంగా కానీ పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయ్యే వస్తువులు కానీ లేదా అక్కడి నుంచి ఎగుమతి అయ్యే వస్తువులు కానీఅవి స్వేచ్ఛగా దిగుమతి చేసుకోదగినవి అయినా కాకపోయినా ఇతర విధాలుగా అనుమతిం చినా తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకూ వాటన్నింటి పైనా తక్షణమే నిషేధం అమలు లోకి వస్తుంది. దేశ ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆంక్షలను విధించడం జరిగింది. ఈ నిషేధానికి మినహాయింపులు కావాలంటే అందుకు భారత ప్రభుత్వ ముందస్తు అనుమతి అవసరమవుతుంది' అని వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఒక ప్రకటనలో తెలిపింది.

**తగ్గిపోతున్న ద్వైపాక్షిక వాణిజ్యం**

2019లో పుల్వామాలో జరిగిన

మిగతా 6లో..

## గోవా ఆలయంలో తొక్కిసలాట





### ఆరుగురి మృతి, ఐదుగురి పరిస్థితి విషమం

**పనాజీ:** ఉత్తర గోవాలోని శిర్గావ్‌లో ఉన్న శ్రీలైరాయ్ ఆలయంలో జాతర సందర్భంగా అపశ్రుతి చోటుచేసుకుంది. శనివారం తెల్లవారుజామున భక్తులు నిప్పుల గుండంలో నడిచే సమయంలో తొక్కిసిలాట చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా.. ఆరుగురు మృతిచెందారు. మరో 80 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని గోవా ఆరోగ్య శాఖ మంత్రి విశ్వజీత్‌రాణె వెల్లడించారు. తీవ్ర గాయాలపాలైన వారిని గోవా వైద్య కళాశాల(జీఎంసీ)లో చేర్పించినట్లు డీజీపీ అలోక్ కుమార్ తెలిపారు. ఏటా మే నెలలో శ్రీలైరాయ్ దేవీ జాతర జరుగుతుంది. ఈ ఉత్సవాలకు గోవాతోపాటు.. మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారు. శుక్రవారం సాయంత్రం జాతర మొదలవ్వగా.. భక్తులు క్రమంగా శిర్గావ్ చేరుకోవడం ప్రారంభించారు. తెల్లవారుజామున 3గంటలకు జరిగే అగ్నిగుండం వేడుక సమయానికి ఆ ప్రాంతంలో 40వేల మంది వరకు భక్తులున్నట్లు పోలీసులు తెలిపారు. "అగ్నిగుండం సమీపంలో ఓ వైపు ఉన్న ఏటవాలుగా ప్రాంతంలో ఎక్కువ మంది నిలబడ్డారు. భక్తులు అగ్నిగుండంలో నడుస్తున్న సమయంలో.. అటువైపు రద్దీ పెరిగింది. ఈ క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. గోవా సీఎం ప్రమోద్ సావంత్‌కు ఫోన్ చేశారు. సీఎం సావంత్ ఉదయమే ఘటనాస్థలికి చేరుకున్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.

## అంగోలా భద్రతకు మాది భరోసా

- ప్రధాని మోడీ జోనో మధ్య విస్తృత చర్చలు
- 200 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం
- ఉగ్రదాడుల నివారణకు ఉపయుక్తం



న్యూఢిల్లీ : అంగోలా అధ్యక్షులు జోవో మాన్యువెల్ గన్‌కాల్వేస్ శనివారం భారతదేశ పర్యటనకు వచ్చారు. అధికారిక లాంఛనాలతో స్వాగతం , అధికారుల స్థాయిలో చర్చల అనంతరం స్థానిక హైదరాబాద్ హౌజ్‌లో ఇద్దరు నేతలు కలిసి మీడియాతో మాట్లాడారు. అంగోలాతో 200 మిలియన్ డాలర్ల వ్యయంతో కూడిన రక్షణ సాయానికి భారతదేశం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇది డిఫెన్స్ క్రెడిట్‌గా ఉంటుందని వెల్లడించారు. ఉగ్రవాదం అంతర్జాతీయ సవాళ్లను పెంచుతోంది. వీటిని నిర్ధిష్టంగా తిప్పికొట్టాల్సి ఉంది. ఉగ్రవాదం అణచివేతకు సాగుతున్న పోరులో అంగోలా కూడా స్థిరమైన ధైర్యంతో సాయం అందించాల్సి ఉంటుంది. ఉగ్రవాదులు వారి వెనుక ఉన్న వారి మూలాలను పెరికివేయాల్సి ఉందని ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో అమాయక పౌరులు టూరిస్టులుగా వచ్చిన దశలో ఉగ్రపంజాకు బలి అయ్యారు. ఈ విషయాన్ని అంగోలా నేతకుప్రధాని మోడీ సూచనప్రాయంగా తెలిపారు. అంగలా ప్రధాని ఇక్కడికి రావడం వల్ల ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టం అవుతాయి. అంతేకాకుండా ఇండో ఆఫ్రికా భాగస్వామ్యం దిశలో ఈ స్నేహం ఎంతగానో ఉపకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంగోలాకు 200 డాలర్ల ఆర్థిక సాయం అందిస్తున్న విషయాన్ని ఈ దశలో తెలియచేస్తున్నానని చెప్పారు. అంగోలా రక్షణ బలగాల బలోపేతం , ఆధునీకరణకు ఈ సొమ్ము ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామని వివరించారు.

## రెండేళ్లలో దేవాదుల పూర్తి

### దేవాదుల పంపుహౌస్ స్టేషన్‌ను సందర్శించిన అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



దేవాదుల ప్రాజెక్ట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మం డలం, దేవన్నపేట శివారులోని దేవాదుల పంపు హౌస్ స్టేషన్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎంఎల్‌ఎలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా మంత్రులు దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్చాలను అందజేశారు. దేవాదుల పంపుహౌస్ స్టేషన్‌కు చేరుకున్న మంత్రులు టన్నెల్‌ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌస్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మం త్రులు మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్‌ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపులైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ ఈఎన్‌సి అనిల్ కుమార్, సిఇ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
04-05-2025



## అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

### నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
### 9912192692, 9885975254 నెంబర్లకు
### ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు
### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

ఈ నెల 4వ తేదీన (ఆదివారం) జరగనున్న నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 3,398 మంది పరీక్షకు హాజరు కానున్నారని, ఈ మేరకు నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నాలుగు, డిచ్పల్లి, బోధన్ లలో 2 చొప్పున మొత్తం 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గోల్ హనుమాన్ సమీపంలోని కస్బాగల్లీలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నాగారంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాలలో నీట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే, బోధన్ పట్టణంలో రైల్వే గేట్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో, డిచ్పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిల్డింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్ లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు. కాగా, అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున, నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు. నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు పైన ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను, అప్డేటెడ్ ఆధార్ కార్డును, లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐ.డి ప్రూఫ్ ను అభ్యర్థులు తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థులు వైకల్యాన్ని ధ్రువీకరించే సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్లను, ఇతర ఎలాంటి వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు అక్కడే పెన్నులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని, పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ఐ.డీ.ఓ.సీలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 9912192692, 9885975254 నెంబర్లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

## వరి కొయ్యలకు నిప్పు.. పర్యావరణానికి ముప్పు..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

రైతులు తమ పంట పొలాల్లో యంత్రాల ద్వారా కోసిన పంటల యొక్క వ్యర్థాలను మరియు మిగుళ్లను (కొయ్యలను) కాల్చివేస్తూ వాతావరణ కాలుష్యానికి పాల్పడడమే కాకుండా భూసారాన్ని సైతం నశింప చేస్తున్నారు.వరిధాన్యం కోతల అనంతరం మిగిలిపోయిన కోయ్యలను తగుల బెట్టడంతో పంటలకు మేలు చేసే సూక్ష్మ క్రిములు, వానపాములు నశించి పోతున్నాయి.ప్రస్తుతం పంట కోతలు పూర్తవడంతో వ్యవసాయ భూముల్లో రైతులు ఈ విధమైన చర్యలు చేపట్టడంతో ఎంత మేర నష్టపోతున్నమో వాతావరణ కాలుష్యం మనపై ఎంత మేరకు ప్రభావం చూపుతుందో గుర్తించలేక పోతున్నాం.వీటిపై ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తోందని వాతావరణ ప్రేమికులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.అయితే పంట పొలాల్లో మిగిలిపోయిన వరి కొయ్యలను, వ్యర్థాలను పంట పొలాల్లోనే నిక్షిప్తమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ లో గల జాతీయ సేంద్రియ వ్యవసాయ క్షేత్రం నిపుణులు పేర్కొంటున్నారు. వ్యర్థాలు పంటపొలాల్లో నిక్షిప్తమైయ్యేందుకు రైతులు "వేస్ట్ డీకంపోజర్" ను వాడి భూసారాన్ని అలాగే వాతావరణ కాలుష్యాన్ని కాపాడాలని వారు సూచిస్తున్నారు.

## సమాజ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

### రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సమాజానికి సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా రోటరీ క్లబ్ సభ్యులు పని చేయాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి పిలుపునిచ్చారు.శనివారం డిచ్ పల్లి మండలం బర్ధిపూర్ శివారులోని హోటల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణలోని 39 రోటరీ క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గవర్నర్ శరత్ చౌదరి మాట్లాడుతూ రోటరీ సేవలను మరింత విస్తృతపరిచేందుకు సభ్యుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, పూర్వ గవర్నర్లు, జెమ్స్ క్లబ్ కార్యదర్శి గౌరీశంకర్, 39 క్లబ్ లకు సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# పంట కొంటారా? కొనరా?

### అన్నదాతల ఆరుగాలం శ్రమ ఆవిరవుతోంది
### అయినా పట్టించుకోని అధికార యంత్రాంగం
### ఇకనైనా గిట్టుబాటు ధరకు పంటంతా
### కొనకపోతే రైతులది ఆందోళన బాటే
### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటలను కొంటారో..?కొనరో..?సూటిగా చెప్పాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు.తమ పంటను అమ్మడానికి రైతులు నెల రోజులుగా కళ్లు కాయలుకాసేలా ఎదురు చూస్తున్నా ఈ ఇందిరమ్మ రాజ్యానికి ఇసుమంత కనికరం కూడా లేదని ఆయన శనివారం విడుదల ప్రకటనలో మండిపడ్డారు.రోడ్లపై ఎక్కడ చూసినా ధాన్యం రాసులే కనిఎస్తున్నాయని,ఏ రైతును కదిపినా కన్నీటి కథలే విని పిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం రోడ్లపై,



కల్లాల్లో మండుతున్న ఎండలకు ఎండుతూ తూకం తగ్గుతోందని,అకాల వానలకు తడిచి ముద్దవుతోందని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యానికి అన్నదాతల ఆరుగాలం శ్రమ ఆవిరవుతోందని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేకేశ్వర్, ఆలూర్,నందిపేట్ ఆర్మూర్ రూరల్ తదితర మండలాల్లో రైతులు పెద్ద ఎత్తున వరి పంట పండించారని ఆయన తెలిపారు.అయితే ధాన్యం కొనేదిక్కులేక రైతుల దైన్యం వర్ణనాతీతమని ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు.అటు ఐకేపీలు,ఇటు సొసైటీలు ఎవరికి వారుగా కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నప్పటికీ కల్లాలపై ధాన్యం రాశులు మాత్రం కదలడం లేదని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ధాన్యం కొనేందుకు అనేక కొర్రీలు పెడుతున్నారని, రైతులను అవమా నిస్తున్నారని, ధాన్యం అమ్ముడుపోక రైతులు నానా అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న దయనీయ పరిస్థితి చూస్తుంటే పంటల కొనుగోలుపై సర్కార్ మాటలు నీటి మూటలేనని విధితమ వుతోందని జీవన్ రెడ్డి విమర్శించారు. చివరి గింజ వరకూ కొంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అదే అరిగిపోయిన రికార్డును పదేపదే వినిపిస్తున్నా ఎక్కడా కొంటున్న దాఖలాలు లేవని,గన్నీ బ్యాగులు,కాంటాలు, లారీలు కనిపించడం లేదని ఆయన తెలిపారు. ఇకనైనా గిట్టుబాటు ధరకు పంటంతా కొనకపోతే రైతాంగం ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన స్పష్టం చేశారు.అన్నదాతల ఆగ్రహాన్ని సర్కార్ చవి చూడకతప్పదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## వెల్ నెస్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్





### తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ పాత భవనంలో కొనసాగుతున్న వెల్ నెస్ సెంటర్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించారు. నుడా చైర్మన్ కేశ వేణు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లతో కలిసి వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆరోగ్య పరీక్షలు, చికిత్స కోసం వచ్చే రిటైర్డ్ ఉద్యోగులకు తగు సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వెయిటింగ్ హాల్ తో పాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్స్, ఔషధాలను పంపిణీ చేసే గదులను అందుబాటులోకి తేవాలని, వెల్ నెస్ సెంటర్ కు ఆనుకుని ఉన్న గదులకు మరమ్మతులు చేయడంతో పాటు కొత్తగా వెయిటింగ్ హాల్ నిర్మించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, పనులను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగులకు, పాత్రికేయులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. సమావేశ మందిరం, పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సంఘ ప్రతినిధులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రావు, భూమాగౌడ్, రామ్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## వెల్ నెస్ సెంటర్‌కు అదనపు వసతులు కల్పిస్తాం

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఉద్యోగుల, పెన్షనర్ల, జర్నలిస్టుల హెల్త్ స్కీం పరిధిలో పనిచేస్తున్న నిజామాబాద్ లోని వెల్నెస్ సెంటర్ కు కావలసిన అదనపు వసతి కల్పిస్తానని శనివారం వెల్ నెస్ సెంటర్ ను పరిశీలించిన, తనిఖీ చేసిన నిజాంబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హామీ ఇచ్చారనీ అసోసియేషన్ అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు తెలిపారు. ఆ మేరకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పలు దఫాలుగా జిల్లా కలెక్టర్కు చేసిన విజ్ఞప్తి మేరకు ఆయన శనివారం పాత మున్సిపల్ కార్యాలయం వెనుక నడుస్తున్న వెల్నెస్ సెంటర్ ని ఆయన ఇతర అధికారులతో కలిసి ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు వెల్నెస్ సెంటర్కు అదనపు గదులు కేటాయించాలని, పేషెంట్లు కూర్చునేందుకు సరైన సదుపాయాలు లేవని, వసతి తక్కువగా ఉన్న కారణంగా డెంటల్, ఫిజియోథెరపీ, ఈసీజీ తదితర విభాగాల సామాగ్రి మూలకు పడేశారని, అందువల్ల ఈ వైద్య సౌకర్యాలు వినియోగించుకోలేకపోతున్నామని ఆయన తెలిపారు. ఎండకు సరైన ప్రొటెక్షన్ రక్షణ లేని కారణంగా మందులు పని చేయటం లేదని ఆయన తెలిపారు. అక్కడున్న సీనియర్ సిటిజెన్లతో కూడా కలెక్టర్ మాట్లాడారు. వెల్ నెస్ సెంటర్ ముందు బాగాన పెద్ద షెడ్డు వేయటానికి అంగీకరించారు. అదేవిధంగా ప్రక్కనున్న బిల్డింగుకు మరమ్మత్తులు చేసి వినియోగించాలని, దానికి సంబంధించిన అంచనాలు తయారు చేయమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వెల్నెస్ సెంటర్ ను పటిష్టపరిచేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూడ చైర్మన్ కేశ వేణు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంజనీరింగ్ సిబ్బంది, పెన్షనర్స్ నాయకులు కే. రామ్మోహన్ రావు, హమీదుద్దీన్ డి. లక్ష్మీనారాయణ, రవీందర్, బోజా గౌడ్, గంగా కిషన్, తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## క్రితి..తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్ భరత లక్ష్మి
### 600లకు 596 మార్కులు సాధించిన కే ఓ ఎస్ విద్యార్థి క్రితికి ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించిన క్రితి కన్న తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీవీఎన్ భరత లక్ష్మి అన్నారు. జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ. వీ. ఎన్ భరత లక్ష్మి ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో 596/600 రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన ఎస్. క్రితిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ మన జిల్లా విద్యార్థి రాష్ట్రస్థాయి మార్కులు సాధించి వారి తల్లిదండ్రులకే కాకుండా జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందని ప్రశంసించారు. ఇంతటి కృషికి సహకారం అందించి ప్రతిభావంతురాలిగా తీర్చిదిద్దిన కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి క్రితి మాట్లాడుతూ కే ఓ ఎస్ లో ఉన్న ఐఐటి, మెడికల్ ఫౌండేషన్ ఎంతో చక్కగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ ఇవ్వడం వల్ల, ఎంతటి కష్టతరమైన ప్రశ్నలైనా సులువుగా రాయగలిగాననీ తెలిపారు. దాని ఫలితంగానే అత్యధిక మార్కులు సాధించుకోగలిగానని తెలిపారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎస్ఎస్సి పరీక్ష రాశానని, దానికి కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ కరికులం ఎంతగానో దోహదపడిందని విద్యార్థిని క్రితి తన అనుభవాన్ని పంచుకున్నారు. కే. ఓ. ఎస్ డైరెక్టర్ సి. హెచ్. రామోజీరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను గుర్తించే విధంగా విద్యా ప్రణాళికలు కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ లో ఉంటాయని, ఇవన్నీ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థి తండ్రి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ కే ఓ ఎస్ లో చేర్పించిన నాటినుంచి స్కూల్ కరికులం ద్వారా ఎప్పటికప్పుడు వచ్చిన ప్రాబ్లమ్స్ సాల్వ్ చేసుకుంటూ ఉపాధ్యాయులు, డైరెక్టర్లు ఇచ్చిన ప్రణాళికను తూచా తప్పకుండా పాటిస్తూ తన కూతురు పరీక్షకు సిద్ధమయ్యేదనీ, ఇద్దరం డాక్టర్స్ అవడం వల్ల తన కూతురు ఎక్కువగా టైం స్పెండ్ చేసే వాళ్ళం కాదనీ, అయినప్పటికీ కె ఓ ఎస్ విద్యా ప్రణాళికలు ఎంతో దోహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భాస్కర రావు, వివిధ జ్యుడిషరీ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (04-05-2025)_times of varha main (13-2).qxd 5/4/2025 5:47 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



పాత బాన్సువాడ హనుమాన్ మందిరం ఆలయంలో శనివారం సాయంత్రం శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ మండల అధ్యక్షుడు, ఆలయ కమిటీ కోశాధికారి, గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం చేపట్టారు. ప్రతి శనివారం సాయంత్రం ఏడు గంటల నుండి ఎన్ని గంటల వరకు గత కొన్ని వారాల నుండి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాత బాన్సువాడ హిందూ బంధువులు అందరూ సకాలంలో అధిక సంఖ్యలో హాజరై సామూహిక హనుమాన్ చాలీసా మహోత్సవంలో పాల్గొని శ్రీ రామాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాత బాన్సువాడ హనుమాన్ ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు, పిల్లలు, హనుమాన్ మాల ధరించిన స్వాములు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో..బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని తాడ్కోలు శివారులో గల కెసిఆర్ నగర్, పీఎస్ఆర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో నిర్మించిన శ్రీ అబీష్ఠ అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని నెలల నుండి ఈ కార్యక్రమం కొనసాగుతుంది. డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న హిందూ బంధువులు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. భజన అనంతరం ఆంజనేయ స్వామికి దీప, ధూప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలోని హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సబ్ కలెక్టర్ విచారణ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అంబం గ్రామంలో శనివారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లపై విచారణ చేపట్టారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేసిన లబ్దిదారులలో అర్హులున్నారా? అనర్హులున్నారా అనే విషయంపై సబ్ కలెక్టర్ గ్రామంలో పర్యటించారు.ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉన్న లబ్దిదారులలో కొంత మంది ఇండ్లకు వెళ్ళి వారి ఆర్థిక స్థితి గతులు పరిశీలించి వారు ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు అర్హులా? కాదా అనే కోణంలో పరిశీలన జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎడపల్లి మండలానికి 364 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,అర్హులైన ప్రతీ ఒక్కరూ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, గ్రామ కార్యదర్శి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని కలిసిన ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ సుమన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కుమార్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబీర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి వసతిగృహం కామారెడ్డిలో టిఎన్జీవోస్ పక్షాన మర్యాద పూర్వకంగా కలిసి ఉమ్మడి జిల్లాల ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన షబ్బీర్ అలీ ముఖ్య మంత్రితో చర్చించి,పరిష్కరించెందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల టీఎన్జీవో కోఆర్డినేటర్,ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్,టీఎన్జీవో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, టిఎన్జీవో ఇరు జిల్లాల జిల్లా కార్యదర్శులు నేతికుంట శేఖర్,నాగరాజు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి - మత్కేపల్లి బీటీ రహదారి నిర్మాణాన్ని పరిశీలించిన గ్రామ కాంగ్రెస్ నేతలు, రైతులు

### భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మధిర నియోజకవర్గం చింతకాని మండలం పరిధిలోని పందిళ్ళపల్లి నుండి మత్కేపల్లి వరకు చేపడుతున్న 7.5 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణ పనులు గ్రామస్థుల ఆశలకి కొత్త దారితెరిచాయి.రూ.8 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు కలిసి ఈ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం,స్థానిక అవసరాలకు అనుగుణంగా సాగుతున్న నిర్మాణం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా రైతులు ఈ రహదారి ద్వారా తమ పంటలను సమీప మార్కెట్లకు తేలికగా తరలించగలుగుతారు.దీనివల్ల రవాణా ఖర్చు తగ్గి,పంటల లాభదాయకత పెరగనున్నది. గ్రామ నాయకులు మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తరువాత పందిళ్ళపల్లి,మత్కేపల్లి మాత్రమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పెద్దఎత్తున ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆయా గ్రామాల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.ఈ రహదారి నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులను, కాంట్రాక్టర్లను గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల సహకారంతో ఇది త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా మాత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధిపై ఆయన చూపిన ప్రత్యేక శ్రద్ధకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలువురిని పరామర్శించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో పలువురిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. రుద్రూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు తండ్రి నట్కరీ రాములు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. శనివారంవారిఇంటికి వెళ్లి నట్కరి సాయిలు కి వారి కుటుంబాన్ని పరామర్శించారు రుద్రుర్ గ్రామం మాశెట్టి శ్రీనివాస్ తండ్రి మాశెట్టి గంగాధర్ గుప్తాగత వారం రోజుల క్రితం చనిపోయారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి మాశెట్టి శ్రీనివాస్ ని వారికుటుంబ రాయకూర్ సొసైటీ ఛైర్మన్సంగ మేశ్వర రావు కుమారుడు పరుచూరి రవి పెద్దకర్మ కి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాయకూర్ క్యాంపు ఖగేంద్రనాథ్ కొన్ని రోజుల క్రితం చనిపోయారు ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. పోచారం వెంట రుద్రుర్మండల ప్రజా ప్రతినిదులు నాయకులు ఉన్నారు.

## నేడే కరీంనగర్‌లో ఉత్తర తెలంగాణ జిల్లాల మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నేడే చలో కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం నాడు హోటల్ తారక్ కరీంనగర్ పట్టణంలో మధ్యాహ్నం 2 గంటలకు ఉత్తర తెలంగాణ జిల్లాలకు సంబంధించిన మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పురం బాన్సువాడ నాయకులు ఉడత గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికలలో మేనిఫెస్టోలో ఉద్యమకారులకు పొందు పార్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణం కొరకు 25 లక్షలు, పెన్షన్, ప్రభుత్వ గుర్తింపు కార్డులు, స్థానిక సంస్థల ఎన్నికలలో 10% రిజర్వేషన్, ఉద్యమకారుల కుటుంబమునకు హెల్త్ కార్డ్స్, వెల్ఫేర్ బోర్డు ఇవ్వవలసినదిగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఉద్యమకారుల ఐక్యతను చాటే విధంగా రాష్ట్ర ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో అందరం ఏకమై జూన్ 2 లోపు హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మన హామీలను నెరవేర్చుకొందాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఉడుత గంగాధర్, గంజివార్ చందు, భీమానాయక్, భాస్కర్ గౌడ్, దండు విజయ్, రాజు, గంగారాం లు పాల్గొనటం జరిగింది.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర మంత్రి మండలి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకొని ఖిల్లా రామ్ మందిర్ మండల్ వర్ని చౌరస్తా వద్ద మటం పవన్, కల్పే చిరంజీవి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్రవంతి రెడ్డి, కోడూరు నాగరాజు, బుస్సాపూర్ శంకర్, నారాయణ, సాయి వర్ధన్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్, చెక్కులను పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో తన నివాసంలో బాన్సువాడ టౌన్, బాన్సువాడ రూరల్ నసరుల్లాబాద్, బీర్కుర్, మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 122 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు వెల్లడించారు .బాన్సువాడ టౌన్44మంది లబ్ధిదారులకు రూ.44,05,104/. బాన్సువాడ రూరల్ మ 37 మంది లబ్ధిదారులకు రూ.37,04,292/.నసరుల్లబాద్ మండలం 19మంది లబ్ధి దారులకు రూ.19,02,204/.బీర్కుర్మండలం 22మంది లబ్ధిదారులకు రూ.22,02,552/. మొత్తం 122 లబ్ధిదారులకు రూ1,22,14,152/- పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీర్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దుగ్గం శ్యామలతో పాటు పట్టణ, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## బావిలో పడి ఇద్దరు పిల్లలకు గాయాలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బావిలో పడి ఇద్దరు పిల్లలకు గాయాలైన ఘటన పట్టణంలోని సంగమేశ్వర కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాలనీలో శుక్రవారం రాత్రి పిల్లలు కలిసి ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో రింగులతో ఏర్పాటు చేసిన భావి సిమెంట్ పై కప్పు పై ఆడుకుంటుండగా ఒకసారిగా కూలిపోవడంతో అందులో పడిపోయారు. దీంతో ఇర్ఫాన్( ఏడు) రహేల (ఏడు) చిన్నారులకుతీవ్రగాయాలయ్యాయి. వారికి చికిత్స నిమిత్తం నిజాంబాద్ ఆసుపత్రికి తరలించారు. ఇర్ఫాన్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

## 6న కామారెడ్డిలో ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలోమెగా జాబ్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కామారెడ్డి జిల్లాలో వారు నిర్వహిస్తున్న కొరకు 2024-2025 సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకున్న, విద్యార్థులు విద్యార్థులకు మే 6 తేదీన మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ఆడిటోరియం లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 8074065803, 7981834205 ను సంప్రదించాలని కోరారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.జిల్లా ఇంటర్ విద్యాధికారి షేక్ సలాం,హెచ్ సిఎల్ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ.జిల్లాలోని ప్రభుత్వ,ప్రభుత్వ రంగ,ప్రవేట్ కళాశాలలోలో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు,ఆధార్ కార్డు నకలు, ఆంద్రా యిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని లొంక తండాలో శనివారం రోజు సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు 10 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారం భించినట్లు ఆయన తెలిపారు. లొంక తండా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి జలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నాగుల వంచ గ్రామంలో గౌడ్స్ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ కంఠమహేశ్వరి స్వామి మూడవ సంవత్సర వేడు కలలో సందర్భంగా గౌడు కులస్తులు అందరూ జల బిందెలు తీసుకొని స్వామివారికి జలాభిషేకం చేయడం జరిగింది.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో చేతి పంపు ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సీతంపేట గ్రామంలో సీయోను అగ్ని ప్రార్థన మందిరం ఆవరణలో భక్తుల కోరిక మేరకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో చేతి పంపు బోరింగ్ నీ ఏర్పాటు చేస్తున్న మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు ,పాస్టర్ బరంబస్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నారపోగు యాకోబ్, గ్రేస్ సంస్థసభ్యులు రాజశేఖర్, ప్రేమ్ సాగర్, నరేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 04-05-2025


# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వస్తుంది

## అధిక శాతం, బీసీలకు పూర్తి న్యాయం చేకూరె అవకాశం.. జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం లేదంటే కులగణన పై తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక ఘట్టం అని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు.మోదీ ప్రభుత్వ చారిత్రాత్మక కుల గణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణలో భాగంగా కుల గణన నిర్ణయం సమాజంలో అత్యధిక శాతం జనాభా ఉన్న ప్రత్యేకించి బీసీలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, దేశ సామాజిక బలాన్ని బలోపేతం చేసే దిశగా గొప్ప ముందడుగు అని అన్నారు.. చరిత్రలో చివరిసారిగా కుల గణన 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించింది. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనాల గణన తప్ప, ఇతర కులాలపై అధికారిక గణన జరగలేదు. వాస్తవిక డేటా లేకపోవడం వల్ల అనేక దశాబ్దాలుగా ఓ బి సి లు సహా అనేక వర్గాలకు సరైన విధానాలు రూపొందించడంలో అంతరాయం ఏర్పడింది. 94 ఏళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు, నిదర్శనం.కుల గణనపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల ద్వంద్వ వైఖరిని ప్రజలకు తెలియజేయడం అవసరం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరచుగా కుల గణనను రాజకీయ నినాదంగా వాడింది. అధికారంలో ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి కుల గణన చేపట్టడంలో విఫలమైంది. 2010లో యూ పి ఏ హయాంలో కేవలం సర్వే మాత్రమే నిర్వహించి,సేకరించిన డేటాను పూర్తిగా విడుదల చేయలేదు. పారదర్శకత లేకుండా వ్యవహరించారు. ఎన్డీఏ ప్రభుత్వ దృష్టికోణం స్పష్టంగా ఉంది వాస్తవిక డేటా ఆధారంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి, సామాజిక న్యాయం కల్పించాలి.కుల గణన ద్వారా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుంది. అవసరమైన వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం, వనరుల పంపిణీ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ చేసినట్లు అయో మయం, విభజన కలిగించే ప్రయత్నాలు బీజేపీ చేయదు. ఐక్యత, పారదర్శకత, అందరికీ అభివృద్ధే మా లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 10% రిజర్వేషన్ అమలు చేసి, సామాజిక సమరసతను కాపాడిన ఘనత మోదీ ప్రభుత్వదే అని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం చారిత్రాత్మకమైనది, ధైర్యమైనది. ఇది వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేస్తుంది, దేశ సామాజిక, ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వార్థం, నిర్లక్ష్యాన్ని ప్రజలకు బహిర్గతం చేస్తుంది. అన్ని రాజకీయ పార్టీలూ దేశ నిర్మాణ దృక్పథంతో ఈ నిర్ణయానికి మద్దతివ్వాలని కోరారు...

# శంకర్‌పల్లి మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బండమీది వెంకటయ్య



శంకర్‌పల్లి

రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండలం నూతన కమిటీ అధ్యక్షునిగా బండమీది వెంకటయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు ఐక్యంగా ఉండి ఏక తాటికి రావాలని పిలుపునిచ్చారు. మండల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల కురుమ సంఘం సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం హక్కులు గురించి అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాపోలు నరసింహులు, బిజెపి మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మోకిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, మాజీ ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిల్లిగుండ్ల ఉప సర్పంచ్ ఐలయ్య, కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మైపాల్, చందిప్ప మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేష్, జొన్నాడ మాజీ సర్పంచ్ ఐలయ్య, మాసానిగూడ మాజీ సర్పంచ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రత కు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న దున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. రవి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స: వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.జాగ్రత్తలు: వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.గమనిక: ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ కైసర్



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క అనిల్ వివాహం ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ స్వాతి తో గుడిమల్కాపూర్ లోని బాలాజీ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ డాక్టర్ ఆర్.బి.రాములు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూళ్లలో 5 నుంచి ఇంటర్ ప్రవేశాలు

శంకరపల్లి లోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు ఈ నెల 5వ తేదీ నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి. తెలిపారు. మా కళాశాల లో మొత్తం 4 గ్రూపులు కలవు.ప్రతి గ్రూప్ లో 40 సీట్లచొప్పునమొత్తం160 సీట్లుకలవు.పదవ తరగతి లో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులు అందరూ అప్లై చేసుకోవడానికి అర్హులు.లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుంది.ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్‌సైట్‌లో ఉంచుతామని, 27 నుంచి 31వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, జూన్ 2వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. విద్యార్థులు / 183.82.97.97/ఎర్స్త్ర ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. : ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కూడా సీట్లు కలవు. ఆసక్తి గల విద్యార్థులు అందరూ జాయిన్ కాగలరు.

# తులసమ్మకు నివాళులర్పిస్తున్న పెంట్యాల.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రొద్దుటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పోతగాని రామ తులిశమ్మ గుండెపోటుతో హటాస్మరణం చెందటంతో ఆమె పార్థీవ దేహం వద్ద పుష్పగుచ్చాల ఉంచి నివాళులర్పిస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మరియు కుటుంబ సభ్యులు.

# గద్దర్ అవార్డ్స్ తెలంగాణ సినిమాలకే, తెలంగాణ సినీ కళాకారులకి ఇవ్వాలి

-తెలంగాణ స్వరాష్టం లో సినిమా రంగానికి తీవ్ర అన్యాయం..

-తెలంగాణ సినీ కళాకారులపై ఆంధ్ర సినీ పెద్దల పెత్తన్న కొనసాగుతుంది.

-ఆంధ్ర సినీ పెద్దల దయ దాక్షిణ్యాలు ఉంటే అవకాశాలు లేదంటే అణగదొక్కుతున్నారు.

-తెలంగాణ కవి జనగాయకుడు గద్దర్ అవార్డ్స్ కూడా ఆంధ్ర పెద్దల కనుసన్నల్లోనే , ఆంధ్ర వారికి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా

థియేటర్స్ యొక్క మాఫియాని అరికట్టి

తెలంగాణ స్టూడియో ఏర్పాటు చేసి తెలంగాణ కళాకారుల కాపాడాలి

లేదంటే మరో ఉద్యమానికిసిద్ధం

తెలంగాణ సినిమా వేదిక(టీసీవీ)..,కో కన్వీనర్ మోహన్ బైరాగి..




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో శనివారం తెలంగాణ సినిమా వేదిక టీసీవీ ఆవిర్భావ సమావేశం నిర్వహించారు ఇందులో టీసీవీ స్టేట్ కన్వీనర్ లారా, కో కన్వీనర్ మోహన్ బైరాగి, గౌరవ సలహాదరు తుమ్మల ప్రబుల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవి, వెంకటాచారి, హరి, ఇతర తెలంగాణ సినీ కళాకారులు మాట్లాడారు.స్వరాష్ట్రం వచ్చి 11 ఏళ్ళు గడుస్తున్నా నేటికీ తెలంగాణ సినీ రంగంలో తెలంగాణ కళాకారులకి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇంకా ఆంధ్ర సినీ పెద్దల పెత్తనం వల్ల తెలంగాణ సినీ కళాకారులు రోడ్డున పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండి పడ్డారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ మా అసోసియేషన్ ఎందుకు ఏర్పాటు కాలేదని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ సినిమా అభివృద్ధికి ప్రత్యేక కమిటీ వేసి తెలంగాణ సినిమా స్టూడియో ఏర్పాటు చేయాలని సూచించారు గద్దర్ అవార్డ్స్ తెలంగాణ సినిమాలకే, తెలంగాణ సినీ కళాకారులకి ఇవ్వాలని డిమాండ్ చేసారు లేని యెడల తెలంగాణ సినిమా ఇండస్ట్రీని కాపాడుకోనుటకు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు...

# ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి పాడి రైతు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి పాడి రైతు మృతి చెందిన ఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ నియోజకవర్గం, బీర్కూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పాడి రైతు సాయిబాబా శుక్రవారం సాయంత్రం గేదెలు కడగడానికి కుంటలోకి తీసుకెళ్లాడు. గేదెలను శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కుంటలో పడి మునిగిపోయాడు. స్థానికులు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

# బిజెపి నసుర్ల బాద్ మండల అధ్యక్షుడిగా చందూరి హనుమాన్లు యాదవ్ నియామకం



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రకీయాలో భాగంగా నసురుల్లబాద్ బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు యాదవును నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నియమించి నందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మి నారాయణ కి, బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బీజేపీ పార్టీ విజయం కోసం పని చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధాన లను, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. గతంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి గా, బీజేపీ మండల అధ్యక్షులు గా, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పని చేశారు మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తాను అని ఆయన పేర్కొన్నారు.

# బాల బాలికలు సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనలని మండల విద్యాధికారి శ్రీహరి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

గాంధారి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎంలో నిర్వహిస్తున్న వేసవి సమ్మర్ క్యాంప్ లో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొనలని ఎంఈఓ శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవేసవి సమ్మర్ క్యాంప్ మే 1 నుండి 15 వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ క్యాంప్ లో 15 సంవత్సరల లోపు బాల బాలికలకు వాలీబాల్ మరియు అవకాస్ శిక్షణ నిర్వహిస్తామని, అలాగే బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని గణితంలో వేగంగా చురుకుగా సమస్యలు సాధించుటకు మెలుకవులు నేర్పుతామని తెలిపారు. అదేవిధంగా వాలీబాల్ ఆట లో మెలుకవులు నేర్చుకోవడానికి సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమ్మర్ క్యాంప్ ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఉంటుందని మండల విద్యాధికారి శ్రీహరి తెలిపారు.ఈ కార్యక్రమని వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్,అబుకస్ కోచ్ సంతోష్, వెంకటేశ్వర్ నిర్వహిస్తారని ఎంఈఓ శ్రీహరి తెలిపారు.

# బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ జట్టుకు టీ షర్ట్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త–గాంధారి

గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం రోజు బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీబీ క్రికెట్ జట్టుకు ఏకలవ్య గురుకుల క్రీడా మైదానంలో టీ షర్ట్స్ అందజేశమని వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు .ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. ఫౌండేషన్ చీఫ్ పాట్రన్ గుగ్లోత్ సురేందర్, అదేశానుసారం టీ షర్ట్స్ అందించడం జరిగిందనీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను బలోపేతం చేయడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం అని ఆయన సూచించారు.నైపుణ్యం కలిగిన క్రీడాకారులకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఆయన్ తెలిపారు.ఇప్పటికీ పలు గ్రామాల్లో వాలీబాల్ అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రములో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ మైనారిటీ నాయకుడు సల్మాన్, వ్యాయామ ఉపాధ్యాయుడు జైత్రం, పాల్గొన్నారు

# జకరయ్యకు పలువురు నివాళులు..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురజాల జకరయ్య మృతి పట్ల పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబటి వెంకటేశ్వరరావు ,మడుపల్లి భాస్కర్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు అంబటి వెంకటి, వంకాయలపాటి సత్యనారాయణ,సిలువేరి సైదులు,మడుపల్లి నాగేశ్వర రావు, కొంపల్లి శేషయ్య, కాంతారావు ,బాలకృష్ణ ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గురజాల జయ, ముత్తినేని వెంకటేశ్వరరావు ,వెచ్చ మంగపతి రావు, ఖమ్మం వీరభద్రం ,ఏటుకూరి రవి ఆలస్యం బసవయ్య, భైరవైన హనుమంతరావు ,భైరు వెంకటేశ్వర్లు, కొల్లి బాబు ముప్పిడి వెంకటేశ్వర్లు,నెల్లూరు రమేష్ ,ఆలస్యం శంకర తదితరులు నివాళులర్పించారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
04-05-2025
5

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం..మే వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే..

**పత్రికారంగంలో శ్రమిస్తున్న మిత్రులందరికీ శుభాకాంక్షలు..కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని మే 3 వ తేదీన యునెస్కో నిర్వహిస్తుంది. ఆఫ్రికా ఖండంలోని నమీబియా దేశపు విండ హోక్ నగరంలో 1991 ఏప్రిల్ 29 నుండి మే 3 వ తేదీవరకు యునెస్కో నిర్వహించిన సమావేశంలో పత్రికా స్వేచ్ఛకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు. స్వేచ్ఛాయుతమైన, స్వాతంత్ర్యమైన, ప్రపంచవ్యాప్తంగా బహుళ జాతుల సమన్వయానికి మాధ్యమంగా, ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి, ఆర్థికాభివృద్ధికీ, పౌరుల ప్రాథమిక హక్కుయైన పత్రికా స్వేచ్ఛ పరిఢవిల్లడం అవసరం. ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రపంచ పత్రికా దినోత్సవాన్నిడిసెంబర్ 1993లో ప్రకటించింది ఐక్య రాజ్య సమితి 19వ ఆర్టికల్ లోనే పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన మూలాలు ఇమిడి ఉన్నాయి "భావ స్వేచ్ఛ, ప్రకటన, స్వేచ్ఛగా అభిప్రాయాలను కల్గియుండటం ప్రపంచంలోని ప్రతీ పౌరుని ప్రాథమిక హక్కు. ఈ హక్కుల ఇతరుల దయా దాక్షిణ్యాలతో వచ్చినవి కావు, జన్మతో స్వతః సిద్ధంగా సంక్రమించినవి. (మన రాజ్యాంగంలో కూడా ప్రాథమిక హక్కులను చర్చించింది 19 అధికరణంలోనే) రాజకీయాలలో నూ, పరిపాలన లోనూ స్వచ్ఛత విల సిల్లడానికీ, పరుగెత్తేకాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతీ దినం ఎన్నో దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు. కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంకొందరి వివరాలు తెల్యకుండా పోతున్నాయి. పత్రికాస్వేచ్ఛా హరణంలో ఇరాక్ ప్రథమ స్థానాన్ని సంపాదిస్తే భారతదేశం 8వ స్థానంలో ఉంది.పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. ఆ దేశంలోకానీ, సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టివేయడమే. పత్రికా స్వేచ్ఛా పారదర్శకతను తద్వారా సుపరిపాలనను పెంపొందిస్తుంది. పత్రీకా స్వేచ్ఛ అవగాహన, విజ్ఞానాలను అనుసంధానం చేసే వారధి వంటిది. జాతులు, సంస్కృతుల మధ్య భావ మార్పిడికి, వాటి అభివృద్ధికి పత్రికలు, పత్రికా స్వేచ్ఛా తప్పనిసరి.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రమాదపుటంచుల్లో వార్తలు సేకరించే విలేకరులకు (లేదా మరిణించిన విలేకరులకు) యునెస్కో/గ్యాలెర్మో కనో ప్రపంచ పత్రికా స్వేచ్ఛా బహుమతిని ప్రదానం చేస్తారు. కొలంబియాకు చెందిన గ్యాలెర్మో కనో అనే విలేకరి డ్రగ్ మాఫియాను ఎండగడుతూ 1986లో తన పత్రికా కార్యాలయం ఎదుటనే హత్యకు గురయ్యాడు. గ్యాలెర్మో కనో సంస్మరణార్థం ఏర్పాటుచేసిన ఈ బహుమతి విలువ 25000 (అమెరికా డాలర్లు). ఈ సంవత్సరపు బహుమతి గ్రహీత ఐజర్‌బైజాన్‌కు చెందిన మహిళా పాత్రికేయురాలు ఖడీజా ఇస్మాయిలోవాకు ఫిన్‌లాండ్‌లో ప్రదానం చేయనున్నారు . ఐజర్బైజాన్ అధ్యక్షుడు ఇల్హం అలియేవ్, అతని కుటుంబ సభ్యుల అవినీతినీ, లంఛగొందితనాన్ని ఎండగడుతూ ఆమె 2010నుండి ఒక సంవత్సరకాలం ఫ్రీ రేడియో యూరప్‌లో కథనాలు రాసింది. ప్రభుత్వమామెను 2014లో నిర్బంధించి పన్ను ఎగవేత నేరారోపణపై ఏడున్నర సం. కఠిన కారాగార శిక్షను అంతర్జాతీయ సమాజం ప్రతిఘటించింది. ప్రజలకోసం, పత్రికా స్వేచ్ఛాకోసం కృషిచేస్తున్న మన పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ, అసువులు బాసిన సంపాదకులకు, విలేకరులకు నేడు నివాళులర్పించడం మన కనీస ధర్మం..

# బేగంపేట ప్రకాష్ నగర్‌లో సన్న బియ్యం పంపిణి

**తెలంగాణలో సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం..**

**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దేశానికే ఆదర్శం : బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకమైనా పేద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్నదేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో మన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం అందించడం గొప్ప సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట ప్రకాష్ నగర్ లో శనివారం విశాల్ సుదం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రమేష్ సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా భావిస్తూ ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు దగ్గర్నుంచి కులగణన చేపట్టడం వరకు రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, టోచర్ ,నర్సింగ్ రావు ,అరుణ్, పర్వేజ్ ,మోయిజ్, కరుణాకర్, బాల తదితరులు పాల్గొన్నారు...

# చలివేంద్ర ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్‌యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్123 పరిధిలోనీ జాతీయ రహదారి కళా మందిర్ బస్ స్టాప్ లో వీరూ యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. శనివారం వీరు యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. అనంతరం బిజెపి నాయకులతో కలిసి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి పైన పోయే బాటసారులకు వేసవి కాలంలో చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు, బీసీ మోర్చా నాయకులు, ఏసి మోర్చా నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు...



# తల సేమియా డే సెలబ్రేషన్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తల సేమియా సీకల్ సెల్ సొసైటీ ఖమ్మం వారు వరల్డ్ తల సేమియా డే సెలబ్రేషన్ నిర్వహించారు ఈ సందర్భంగా అధిక సంఖ్యలో తల సేమియా పిల్లలకు రక్తదానం చేసిన వారికీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి గారి చేతుల మీదుగా షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలోడాక్టర్స్ ప్రదీప్ కుమార్, నారాయణరావు,జగదీష్ గుండెపోగు నరేష్, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేర్పుల అనిల్ కుమార్ ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు



వర్ధన్నపేట,03మే,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం విద్యుత్ భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఈ.టి ఆనందం హాజరై, మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల ఓ.ఎం. స్టాఫ్ కి అవగాహన కల్పించి, ప్రమాదాలు జరగకుండా సలహాలు, సూచనలు తెలిపి, నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ డి.ఈ భిక్షపతి మాట్లాడుతూ... ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వదులుగా ఉన్న వైర్లు కానీ, ఇతరత్రా ప్రమాదాలు కలుగు ప్రదేశాలను గుర్తించి, సిబ్బందికి తెలపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, పర్వతగిరి ఏ.డి.ఈ లు నటరాజ్, తిరుపతి ఏ.ఈ. సబ్ ఇంజనీర్ లు, మూడు మండలాల ఓ.ఎం. సిబ్బంది పాల్గొన్నారు. వీరికి ప్రమాద నివారణ పరికరాలు హెల్మెట్, ఎర్త్ రాడ్స్, సేఫ్టీ బెల్ట్ లను పంపిణీ చేశారు.

# సి ఏం రీలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని మోతినగర్ కు చెందిన క్యాన్సర్ భాధితుడు టి. సుదర్శన్ బాబుకు,మంజూరైన రూ 3లక్షలు, సి ఏం రీలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు తన క్యాంపు కార్యాలయం లో భాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. సి ఏం సహాయ నిధి చెక్కును అందుకున్న లబ్ధిదారులు సి ఏం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే కృష్ణా రావు కు ధన్యవాదములు తెలియజేసారు..

# దేశం గర్వించే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు



**భూమి పూజ చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేదస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠావాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామమని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్) మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్‌హౌఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సానా పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేధో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు.హతెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీలో 'ఈ-సిటీ'

(మొదటి పేజీ తరువాయి)..

బలోపేతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీజీఐసీసీ సీఈవో మధుసూదన్, టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్, సిరా నెట్‌వర్క్ ప్రతినిధులు చుయాన్, జాయ్ భట్టాచార్య, డౌగియాస్, ఎల్ సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్ సింగ్, గీతాంజలి సభర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌పై మరో అస్త్రం..

(మొదటి పేజీ తరువాయి)..

దాడి తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఫలితంగా ద్వైపాక్షిక వాణిజ్యం రూ.4,370. 78 కోట్ల (2018-19) నుంచి 2,257.55 కోట్లకు (2022-23) తగ్గిపోయింది. అయితే 2023-24లో అది రూ.3,886.53 కోట్లకు పెరిగింది. సరుకు రవాణా కూడా 49,102 కన్‌సైన్‌మెంట్ల (2018-19) నుంచి 3,827 (2022-23)కు పడిపోయింది. డాలర్ల పరంగా చూసుకుంటే ద్వైపాక్షిక వాణిజ్యం గత ఐదు సంవత్సరాలలో ఏటా రెండు బిలియన్ డాలర్లు తగ్గిపోతోంది. మన వస్తు వ్యాపారం 430 బిలియన్ డాలర్లు కాగా పాక్ వస్తు వ్యాపారం సుమారు 100 బిలియన్ డాలర్లు. మనీ లాండరింగ్, ఉగ్రవాదులకు నిధుల అందజేతపై పనిచేస్తున్న అంతర్జాతీయ వాచ్‌డాగ్ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) 'గ్రే జాబితా'లోకి పాకిస్తాన్‌ను తిరిగి తీసుకురావడానికి భారత్ కృషి చేస్తోందని మీడియాలో వార్తలు వచ్చాయి. పాకిస్తాన్‌కు నిధులు, రుణాలు అందకుండా ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ వంటి ఆర్థిక సంస్థలతో కూడా కేంద్రం సంప్రదింపులు జరుపుతోంది. పాక్ నుంచి వచ్చే మెయిళ్లు, పార్శిళ్ల డెలివరీలపై భారత్ నిలిపివేసింది.

దిగుమతులు ఇలా : అట్టారీ సరిహద్దును మూసివేసిన తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, శ్రీలంక ద్వారా పాక్‌తో వాణిజ్యం కొనసాగించేందుకు భారత్‌కు అవకాశం ఏర్పడిందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జీటీఆర్ఐ) సంస్థ చెబుతోంది. ఉదాహరణకు పాకిస్తాన్ ఖర్జూరాలు తృతీయ ప్రపంచ దేశాలు ముఖ్యంగా యూఏఈ మీదుగా భారత ఓడరేవులకు చేరుకున్నాయి. మన దేశంతో యూఏఈకి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఉంది. రెండు దేశాల మధ్య గత ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం వంద బిలియన్ డాలర్లకు చేరుకుంది. అధికారిక డేటా ప్రకారం మన దేశం నుంచి సోయాబీన్, పౌల్ట్రీ ఆహారం, కూరగాయలు, ఎండుమిర్చి, ప్లాస్టిక్ గ్రాన్యూల్స్, ప్లాస్టిక్ నూలు వంటివి పాకిస్తాన్‌కు ఎగుమతి అవుతు న్నాయి.